

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,21 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## మహిళలు ఆర్థికంగా

# బలోపేతం కావాలి

- వృత్తి నైపుణ్య శిక్షణలతో మహిళల్లో ఆత్మగౌరవం
- టూల్ కిట్లు, యూనిఫాంలు అందజేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో పలు వృత్తి నైపుణ్య శిక్షణలు ఇస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మహిళలకు స్వయం ఉపాధి, ఆర్థిక పరిపుష్టి కల్పించే లక్ష్యంతో రామచంద్రపురం జూనియర్ కళాశాలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ఎస్ఈటిఐ సౌజన్యంతో మహిళలకు 35 రోజులపాటు ఇవ్వనున్న వస్త్ర చిత్రకళా ఉద్యమి శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనిమాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్‌మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా రామచంద్రపురం నియోజవర్గంలో ఇంటికో మహిళను పారిశ్రామికవేత్తలుగా చేయాలని కృషి చేస్తున్నామన్నారు.మహిళాసాధికారత కోసం ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు వినూత్న పథకాలు అమలు చేస్తున్నారని, ఆయన పిలుపు మేరకు మహిళలకు పలువృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసివారి ఉపాధికి ఊతం ఇస్తున్నామన్నారు. ఇప్పటికే కుట్టు మిషన్ల శిక్షణ, బ్యూటీషియన్ కోర్సు, ఎంబ్రాయిడరీ, జ్యూట్ బ్యాగుల తయారీ తదితర వృత్తి నైపుణ్యశిక్షణ ఇచ్చామన్నారు. అపార అనుభవం ఉన్న శిక్షకులను తీసుకొచ్చి కోర్సు అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తున్నామన్నారు.ఇక్కడ తయారు చేసిన ఉత్పత్తులులోకల్‌గానే అమ్ముకునే వెసులుబాటు కల్పించేందుకుచర్యలు తీసుకుంటున్నా రన్నారు. మహిళలుతయారుచేసిన బ్యాగులురానున్న పుష్కరాల్లో అమ్మకాలు జరిగేలాఅన్ని విధాలుగా చర్యలు తీసు కుంటామన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్‌చైర్మన్ వాసంశెట్టి సత్యం, ఆర్.ఎస్.ఇ.టి.ఐ డైరెక్టర్ తాడి శ్రీనివాస్‌లు పాల్గొని

- తరువాయి 2లో..

## ప్రాధాన్యత క్రమంలో

# అభివృద్ధి పనులు చేపట్టండి..





- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి
-టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రజల్లో సంతృప్తి ఉండేలా..ప్రాధాన్యత క్రమంలో నగరంలో అభివృద్ధి పనులను చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు.నగరపాలకసంస్థ కార్యాలయం లో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాధిపతులతో శనివారం సమీక్ష నిర్వహించారు.తొలుత నగరంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులపై ఆరా తీశారు. మొదటి దశలో చేపట్టిన 15రహదారుల విస్తరణ పనులను నెల రోజుల్లోగా పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు.అనంతరం పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులపై డివిజన్ల వారీగా సమీక్షించారు. వర్షాల కారణంగా ముంపునకు గురవుతున్న ప్రాంతాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు వీధులలో నీరు నిలిచిపోకుండా సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.త్రాగునీటిసరఫరాలోఎక్కడా ఫిర్యాదులు రాకూడదని.. కనుక నీటిని ప్రతీరోజు పరీక్షించాల న్నారు.మురుగు కాలువల్లో ఎక్కడైనా తాగునీటి పైపులైన్లు ఉన్నట్లయితే తక్షణమే మార్చాలన్నారు. అలాగే జంక్షన్‌ల అభివృద్ధి పనులను టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో ప్రజలకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్,డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ,సెక్రటరీ జి.శైలజవల్లి,సిటీప్లానర్ జి.కోటయ్య, ఎస్ఈ(ఇంఛార్జి)రీటా,ఎంహెచ్ఓ వినూత్న, రెవెన్యూ అధికారులు సీహెచ్ శ్రీనివాసరావు, రవికుమార్, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, ఈఈలు మాధవి, మదర్సా అలీ, అకౌంటెంట్ నాగమణి, సీఎంఎం రామలక్ష్మి, ఏసీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు అందరూ

# నడుం కట్టాలి

- ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్



**రంపచోడవరం,మేజర్‌న్యూస్:**ఏజెన్సీ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణను కాపాడే బాధ్యత ప్రతి వ్యక్తిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్‌రాజ్ పేర్కొన్నారు. రంప చోడవరం ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛఆంధ్రప్రదేశ్ స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఐటిడిఏప్రాజెక్ట్ అధికారిస్మరణ్‌రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రతిగ్రామంలో

- తరువాయి 2లో..

## గ్రీన్ ఆంధ్రప్రదేశ్ ద్వారా జీవ వైవిధ్య

# సమతుల్యతను పెంపొందించాలి

- జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్





**అమలాపురం,మేజర్‌న్యూస్ :** గ్రీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంద్వారాపర్యావరణ సామర్థ్యాన్ని, జీవవైవిధ్య సమతుల్యతను పెంపొందించి, ఆరోగ్యకరమైన, శాశ్వత అభివృద్ధికి మార్గం సుగమం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ప్రజానీకానికి, విద్యార్థినీ విద్యార్థులకుపిలుపునిచ్చారు.శనివారంస్థానిక మండల పరిధిలోని పుల్లేటికుర్రు గ్రామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు స్వచ్ఛఆంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటేకార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను ప్రతి నెల మూడో శనివారం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతూ పరిశుభ్రతకు పర్యావరణ సమతుల్యతకు పెద్దపేట వేస్తోంద న్నారు.గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రాధాన్యత గల పర్యావరణ కార్యక్రమమని దీని ప్రధాన లక్ష్యం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుతూ పచ్చదనం పెంచడం ద్వారా పర్యా వరణ సమతుల్యత కొరకు పాటుపడాలన్నారు. 2047 నాటికి పచ్చదనం50%కిచేరుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమన్నారు ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టడంతోపాటుగాప్రజా భాగ స్వామ్యంతోపచ్చదనంపెంపుదలకుకృషి చేయాలన్నా రు. రైతులు, విద్యార్థులు,

- తరువాయి 2లో..

## మహిళ ఆరోగ్యంతోనే

# కుటుంబ ఆరోగ్యం

- స్త్రీలు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయొద్దు
: ఎమ్మెల్యే వాసు
- 5వ డివిజన్ యుపిహెచ్‌సి వద్ద స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** మహిళ ఆరోగ్యంగా ఉంటే వారి కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా సమాజం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని రాజమహేంద్ర వరం సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) అన్నారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల సబ్‌స్టేషన్ వెనుక గల 5వ డివిజన్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద శనివారం స్వస్థనారీ స్వశక్తి పరివార్ అభియాన్‌లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వాసు

- తరువాయి 2లో..

# గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు



- మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే బలమైన సమాజం ఏర్పడుతుంది
- ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి, మేజర్ న్యూస్ :** మహిళలు ఆరోగ్యంగా ఉంటే బలమైన కుటుంబాలు ఏర్పడతాయి, తద్వారా బలమైన భారతదేశాన్ని నిర్మించుకోవచ్చు:అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి. "స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా "సుపోషిత్ భారత్, సక్షం భారత్" కార్యక్రమమును మండలంలోని, రామవరం గ్రామంలో ఎస్ వి ఆర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలందరికీ సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. అదే కార్యక్రమంలో అనేకమంది చిన్నారులకు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్న ప్రసానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, మహిళా ఆరోగ్యానికి, మహిళల ఉన్నతకి పెద్దపీట వేసిందని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే బలమైన కుటుంబాలు ఏర్పడడం ద్వారా బలమైన సమాజాన్ని, బలమైన భారతదేశాన్ని నిర్మించాలనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. సరైన పోషకాలతో కూడిన ఆహారం తీసుకోకుంటే గర్భిణీ స్త్రీ కి, జన్మించే బిడ్డకి ఆరోగ్య సమస్యలు వస్తాయని, అటువంటి సమస్యలు రాకుండా వెయ్యి రోజులపాటు మంచి ఆహారాన్ని అందించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పూర్వీకులు చెప్పిన విధానాలు వదిలిపెట్టి విదేటశీ సంస్కృతికి అలవాటు పడి జంక్ పుడ్స్ తినడం వలన కూడా ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు.

గర్భిణీలకు, మహిళలకు ప్రధాన సమస్యగా ఉన్న రక్తహీనతను పోగొట్టుకోడానికి ప్రకృతి అందించిన అనేక పోషక ఆహార పదార్ధాలను తీసుకోవాలని , మందులపై ఆధారపడటం శ్రేయస్కరం కాదని అన్నారు. శారీరక బలంతో బాటు మానసిక బలం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్టీయ పోషణ మాసం కార్యక్రమానికి కేంద్రప్రభుత్వం వేల కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తుందని, అంగన్వాడీలు మూస విధానంలో కాకుండా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన పెంచవలసి ఉందని,వారు తీసుకోవలసిన ఆహారం గురించి ప్రభుత్వం ఇచ్చిన మెనూ గురించి అవగాహన కల్పించాల్సిన భాధ్యత అంగన్వాడీలపై ఉందని అన్నారు. ప్రకృతిని పరిరక్షించుకోవాలనే ఉద్దేశ్యంతో అమ్మ పేరుతో మొక్క అనే కార్యక్రమాన్ని మనంనిర్వహిం చుకుంటున్నామని అన్నారు.

జన్మనిచ్చిన తర్వాత బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం అత్యంత శ్రేయస్కరమని, తల్లిపాలు మంచి యాంటీబయోటిక్ అని, బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం ఉత్తమ మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడి, వైద్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీన్ ఆంధ్రప్రదేశ్ ద్వారా జీవ వైవిద్య సమతుల్యతను పెంపొందించాలి

మొదటిపేజి తరువాయి

స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, ప్రాతినిధ్యం వహిస్తూ, గ్రామ, పట్టణ, శాఖ స్థాయిలో ఖాళీ జాగాలలో మొక్కలు నాటి గ్రీనరీ పెంపొందించాలన్నారు. నాటిన ప్రతి మొక్క సంరక్షణ బాధ్యతను పౌరులే తీసుకో వాలని ఆయన సూచించారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు స్కూళ్లలో అవగాహన కార్య క్రమాలు చేపట్టాలన్నారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఈ నెల మూడవ శనివారం గ్రీన్ ఆంధ్రప్రదేశ్ అనే ఇతివృత్తంతో జిల్లావ్యాప్తంగా కార్య క్రమాలునిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఇతివృత్తం ప్రకారం ప్రతి యాజమాన్య పాఠశాలల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సమాజంలో హరిత ఆంధ్రప్రదేశ్ ఆవశ్యకతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పాఠశాలలలో మరియు గ్రామాలలో వికసించే మొక్కలు నాటడం, టెర్రస్ గార్డెనింగ్, గృహ కంపోస్టింగ్ వంటి కార్యక్రమాలు నిర్వ హించారు.ప్రజల్లో స్వచ్ఛత, పచ్చదనంపై అవగాహన పెంచేందుకు ప్రతిజ్ఞ కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు నిర్వహించారన్నారు. పచ్చదనం పెంపొంది ంచుటకు ప్రజలను ప్రోత్స హించడం మొక్కల నాటేందుకు ప్రోత్సహించడం, ప్రతి విద్యార్థి, పౌరుడికి పర్యావరణ భద్రత వికాసాన్ని వివరించడం జరిగిందన్నారు. సామూహిక భాగస్వా మ్యంతో స్వచ్ఛత, పచ్చదనం కలిగిన సమాజ నిర్మాణం జరగాలన్నారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు అన్ని విభాగాల్లో హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని చేరుకునేలా ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. స్థానికంగా విద్యార్థినీ విద్యార్థులతో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పర్యావరణానికి తీవ్ర ముప్పుగా ఉన్న ప్లాస్టిక్ భూతాన్ని అరికట్టే చర్యల్లో భాగంగా ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా జ్యూట్ బ్యాగులను వినియోగించాలని సూచిస్తూ జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శాంత లక్ష్మి, తాసిల్దార్ చినబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్యంతోనే కుటుంబ ఆరోగ్యం

మొదటిపేజి తరువాయి

మాట్లాడుతూ స్త్రీల ఆరోగ్యం కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. మహిళలు తమ పిల్లలు, కుటుంబంపై పెట్టే శ్రద్ధ తమ ఆరోగ్యం పట్ల చూపరన్నారు. స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లను బలోపేతం చేయడం జరిగిందన్నారు. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన రక్తపరీక్షలు, మందులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్‌లకు అభివృద్ధి కమిటీలను ఏర్పాటుచేసి వారి ద్వారా ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. తాము చేపడుతున్న చర్యలు కారణంగా గతంలో 10నుండి 20 మంది మాత్రమే వచ్చే పేషెంట్‌ల సంఖ్య ప్రస్తుతం 70, 80కి చేరిందన్నారు. దీని వల్ల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. పేషెంట్‌లు సంఖ్య 150 వరకు పెరిగే విధంగా కృషి చేయాలని సూచించారు. స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ విజయవంతం అయ్యే విధంగా ఇంటింటికి వెళ్ళి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అక్కడ ఉన్న పేషంట్‌లు, ఆశా వర్కర్‌లు, అంగన్ వాడీలతో ఎమ్మెల్యే ముచ్చటించారు. అంగన్‌వాడీలకు జీతాలు పెంచే అంశంపై మంత్రి లోకేష్ చర్చిస్తున్నారని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటారన్నారు.

ఆశావర్కర్‌ల జీతాల పెంపు విషయంపైనా అసెంబ్లీలో చర్చ జరిగిందన్నారు. థైరాయిడ్ టెస్ట్‌లు అర్బన్ హెల్త్ సెంటర్‌లో అందుబాటులో ఉంచాలని పలువురు కోరగా ఈ సెంటర్‌లో రక్తనమూనాలను తీసి, ఇతర ల్యాబ్‌లలో పరీక్షలు జరిపించి, రిపోర్ట్‌లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కోమలికి సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అనసూరి శ్రీనివాస్(ఎక్స్రైడ్ శ్రీనివాస్), కూటమి నాయకులు ఉప్పులూరి జానకీరామయ్య, మళ్ల వెంకట్రాజు, జక్కంపూడి అర్జున్, బర్ల గిరిజ, బేసరి చిన్ని, బొర్రా చిన్ని, తంగెళ్ళ శ్రీనివాస్, తంగెళ్ళ పద్మావతి, అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ మల్లాడి కృష్ణ అనూహ్య, గైనకాలజిస్ట్ జ్యోత్స్న, పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాస్, పి దేవానంద్, మట్టా రమేష్, ఎం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

- ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం
- స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్




**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం శీలంవారి సావరం గ్రామంలో పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ తయారు చేస్తుందన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పౌరులంతా భాగస్వామ్యం కావాలన్నారు. అలాగే ప్లాస్టిక్ నియంత్రణలో ప్రజలు ముందుకు రావాలని కోరారు. మన జీవితాల్లో ప్లాస్టిక్ ఓ భాగం అయిపోయిందని, ప్లాస్టిక్ అనర్థాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలపై దృష్టిసారించాలని కోరారు. ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్లాస్టిక్, ఫ్లెక్సీల వాడకం విచ్చలవిడిగా పెరిగిపోయిందన్నారు. ప్లాస్టిక్ తో సమాజానికి ముప్పు ఉందని, విద్యార్థులు, విద్యావంతులు ఈ విషయమై విస్తృత ప్రచారం చేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా చూడాలని కోరారు. ప్రభుత్వం నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్, కూటమి పార్టీ నాయకులు సలాది నాయుడు మాస్టర్, ఉండవిల్లి శివ, కడియాల రాఘవన్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, బుంగా రాజు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

మొదటిపేజి తరువాయి

మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం చేపడుతున్న పథకాలు, అందిస్తున్న రుణాలు విపులంగా వివరించారు. రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ క్రింద మహిళలు శిక్షణ పొంది తమ జీవన ఉపాధిని మెరుగు పరుచుకోవాలన్నారు.మహిళలను ప్రోత్సహి ంచేందుకు ముద్రరుణాలుఅందించి ప్రోత్సహిస్తున్నామ న్నారు. శిక్షణకు వచ్చిన మహిళలకు మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ చేతుల మీదుగా యూనిఫామ్, టూల్ కిట్లు అందజేశారు. రామచంద్రపురం నియోజకవర్గంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని ఈసందర్భంగా వెల్లడించారు. శిక్షణకు హాజరైన మహిళలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ ఉచిత వస్త్ర చిత్రకళా ఉద్యమి శిక్షణ తమ జీవనాధారానికి ఉపయుక్తంగా ఉంటుందని, మంత్రి సుభాష్‌కు, ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు అందరూ నడుం కట్టాలి

మొదటిపేజి తరువాయి

పర్యావరణ పరిరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ఏజెన్సీలో ప్రతి గ్రామంలో స్వర్ణాంధ్రప్రదేశ్,స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రతి గ్రామంలో పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకునే విధంగాఏజెన్సీలో ప్రజలం దరూ భాగస్వాములు కావాలన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ప్రోగ్రాంలో భాగంగా నిమ్మ, దబ్బ, వేప, జామ తదితర రకాలు 2,000 మొక్కలు వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా ఐటీడీఏ ఎదురుగా పర్యావరణ పరిరక్షణ గురించి, అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత గురించి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞచేసారు.వివిధశాఖలఅధికారులు, సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం అంబేద్కర్ సెంటర్ వరకు అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కె కోటేశ్వం రావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ, పిహెచ్ఓ దేవదానం, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజబాబు, సర్పంచ్ మంగా బొజ్జయ్య, ఎంపీడీవో కార్యాల యం పరిపాలనాధికారి పి.జయంతి, పంచాయతీ కార్యదర్శి కామరాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాహన మిత్రదారులకు వాహన మిత్ర పథకం అప్లయికి గడువు పెంచాలి

- ఆర్టీసీ బస్సులలో పరిమితికి మించిన ప్రయాణికులు నియంత్రించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం
- విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యాలు కల్పించాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ది న్యూ ఆటో రిక్షా ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కాకినాడ స్థానిక ఎస్బిఐ ఇంద్రపాలెం బ్రాంచ్ వద్ద ఆటో కార్మికుల స్టాండ్ వద్ద నిరసన జరిగింది. ఈ నిరసనకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహన మిత్రదారులందరికీ వాహన పథకం అప్లైకు గడువు పొడిగించాలని, ఫిట్నెస్ సర్టిఫికెట్లు మంజూరు చేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, సచివాలయంలో వాహన మిత్రులకు అప్లై చేయడంలో సచివాలయ సెక్రటరీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అప్లై చేయడానికి ఆలస్యం అవుతుందని ఆయన అన్నారు. కొంతమంది వాహన మిత్రులకు ఆర్ సి ఉన్న సచివాలయ లాగిన్‌లో చూపించడం లేదని, 300 యూనిట్లు కరెంట్ బిల్లు దాటినవారికి ఈ పథకం వర్తించదని, పథకాలు ఎగ్గొట్టేందుకే కుంటి సాకులు చెబుతూ ఆంక్షలు విధిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంకుంటిసాకులు మానుకొని అర్హులైన ప్రతి ఒక్క వాహన మిత్రదారులందరికీ వాహన మిత్ర పథకం అందేలా చొరవ చూపాలని, వాహన మిత్ర పథకం 20వేల రూపాయలు అందించాలని ఆయన అన్నారు. ఆటోలో సుమారుగా ఆరుగురు మాత్రమే ప్రయాణించాలని, లేకుంటే కేసులు నమోదు చేస్తామని ఆంక్షలు విధిస్తున్న ఈ ట్రాఫిక్ పోలీస్ వారికి, ఆర్టీవో అధికారులకు పరిమితికి మించిన ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తుంటే కనిపించడం లేదా, రూల్స్ ప్రభుత్వ బస్సులకి వర్తించవా, ప్రమాదాలు జరగవా, పరిమితికి మించిన ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్న నియంత్రించడంలో ఆర్టీసీ యాజమాన్యం, ఆర్టీవో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, వారికి ప్రమాదాలు జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని, పరిమితికి మించిన ప్రయాణికులు ప్రయాణిస్తుంటే చోద్యం చూస్తున్న ఆర్టీసీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా ఉచితంగా కొత్త బస్సులు ఏర్పాటు చేయాలని, ఉచిత బస్సుల సమయ వేళలను నిర్ణయించాలని, అన్ని చోట్ల ప్రదర్శించేటట్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు విద్యార్థులకు ఉచిత బస్సుల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తద్వారా విద్యార్థులకు మేలు చేయాలని ఆయనఅన్నారు. ఈకార్యక్రమంలో పి.శ్యామ్, ఈ.ఏసు, కే.సిహెచ్.నాగేశ్వరరావు, కే.జోగిరాజు, టి.సుధాకర్, ఏ.శామ్యూల్, ఎం.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,60,790/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.69,429/-లు, కేశఖండన ద్వారా రూ.4,160/-, తులాభారం ద్వారా రూ.250/-, లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.1,905/-, ప్రత్యేక కానుక ద్వారా రూ.122/- వెరశి మొత్తం రూ.2,53,756/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్చంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. విజిబుల్ పోలీసింగ్, స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా కాకినాడ పోలీస్ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పరిసరాలను శుభ్రపరచడం, అవగాహన, బ్యానర్లు ఏర్పాటు, సిబ్బందికి శుభ్రతపై అవగాహన, విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజలలో నమ్మకం పెంపొందించడం కార్యకలాపాలు నిర్వహించారు.

# డిప్యూటీ ఎంపీడీవో ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో శనివారం డిప్యూటీ ఎంపీడీవో వీర్రాజు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ సిబ్బందితో సాస ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వీర్రాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన సచివాలయం బిల్డింగ్ నందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగన్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో, అనిల్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మణ్, అలేఖ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన విద్యార్థుల పట్ల తగిన శ్రద్ధ పెట్టాలి

- మండల విద్యాశాఖ అధికారి శివరామకృష్ణ



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** ప్రతి పాఠశాలలోని వెనుకబడిన విద్యార్థుల పట్ల తగిన శ్రద్ధ పెట్టి ప్రతి తరగతులను వెనుక బడిన విద్యార్థులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉందని మండల విద్యాశాఖఅధికారి పై శివరామకృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం సామర్లకోట మండలం వేట్లపాలెం స్కూల్ కాంప్లెక్స్ ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జరిగిన కాంప్లెక్స్ సమావేశానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయిని పి అనురాధ అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న పై శివరామకృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి పాఠశాలలోనే ప్రతి తరగతులను విద్యార్థులకు రెమిడీఎల్ క్లాసులు నిర్వహించి వెనుక బడిన విద్యార్థులు లేకుండా చూడాలన్నారు ప్రతి విద్యార్థి తెలుగు ఇంగ్లీషు చదవడం రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు 2 నుండి ఐదో తరగతి వరకు ప్రతి విద్యార్థి చదవాల్సిన భాధ్యత పాఠశాల హెడ్మాస్టర్ పై ఉందన్నారు ప్రతి టీచర్ తమ విధుల పట్ల చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేయాలని అన్నారు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రటరీ ఎన్. నాగరాజు, జిల్లా నాయకులు ఆదారి చిట్టిబాబు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు కే బలరామమూర్తి పి బంగారు రాజు పి సుబ్బారావు ఎన్ సత్యనారాయణ ఎం.వి.ఆర్ చౌదరి కాంప్లెక్స్ సీఆర్పీ ఏ వీర్రాజు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోడీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా చెస్ పోటీలు



**కొత్తపేట,మేజర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవ సందర్భంగా సేవా పక్షోత్సవాల్లో భాగంగా సేవా పక్షోత్సవ కన్వీనర్ కోటిపల్లి దామోదర్ ఆధ్వర్యంలో కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాలలో చదరంగ పోటీలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం,కొత్తపేట ఉపసర్పంచ్ విళ్ల వీర మారుతి ప్రసాద్,బిజెపి నాయకులు పాలూరి జయప్రకాష్ నారాయణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు శారీరక,మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని,చదరంగం లాంటి ఆటలు విద్యార్థుల ఆలోచనా శక్తిని మేధా శక్తిని పెంచుతాయన్నారు. 6,7 తరగతుల విద్యార్థినులకు జూనియర్ విభాగంలో అలాగే 8,9 తరుగతుల విద్యార్థినులకు సీనియర్ విభాగంలో చదరంగ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలిచిన విజేతలకు నాయకులు నగదు బహుమతులు మరియు షీల్డ్,అభినందన పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**NOTICE**

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE KAKINADA**

**I.A.No. 862/2025**
**I.A.No. 863/2025**
**I.A.No. 864/2025**
**in ASSR.2382/2020**

Between:
**Mudapaka Nageswara Rao**
...Appellant/Plaintiff
and
**1) Nutalapati Phanishree and Others,**
...Respondents/Defendants
**10) Chamarthi Satya Radhika,** W/o. Ravi Kumar, aged 36 years, House-Wife, D.No.5-6-18, Kanchara Street, Peddapuram.
**11) Kattoju Ambica,** W/o. Anil, aged 34 years, House-Wife, D.No.5-6-18, Kanchara Street, Peddapuram.

Take Notice that the Appellant herein filed this appeal against all the respondents for suit claim with a delay of 882 days in filing the Appeal. The Hon'ble court ordered notice to you by way of paper publication and you personally i.e., respondents 10 and 11 to appear or through Advocate on **26-09-2025** to the Hon'ble Court, Kakinada, Kakinada District by **10.30 AM** failing which ex-party orders will be passed.

**G. RAMESH CHANDRA**
**K.N.MAHIPAL,** Advocates,
#8-4-14, Tirumalarao St., Gandhi Nagar, KAKINADA. Cell: 9848032767, 9848486586

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
ప్రచురణకు సంప్రదించండి.
సెల్ : 9032209779

# నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

**– ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్**



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలో వివిధ ఇంజనీరింగ్ శాఖలు ద్వారా మంజూరైన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖల ఇంజనీర్లతో ప్రాజెక్ట్ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ హైస్కూల్లో త్రాగునీటి ఆర్వో ప్లాంట్లు పరిశుభ్రం చేయించాలని, అదేవిధంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేయించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిరోజు వేడిగా ఆహారపదార్థాలు తయారుచేసి విద్యార్థులకు అందించాలని, అదేవిధంగా సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాఠశాలలు పర్యవేక్షించాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్యను ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావును ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. అదేవిధంగా రంపచోడవరం డివిజన్లో ఈ సంవత్సరం టెన్త్ క్లాసులో ఎంత శాతం విద్యార్థులు పాస్ అయింది, అదేవిధంగా పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలలో ఎంతమంది పాస్ అయింది ఆయన ఆరా తీశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో లెసన్ ప్లాన్లు ప్రకారం ఒకటికి రెండుసార్లు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అటవీ హక్కుల చట్టం ద్వారా పట్టాలు మంజూరు చేయాలని ఎంతమంది గిరిజనులు దరఖాస్తు చేసుకున్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. వెలుగు సంఘాలు ద్వారా ఎన్ని జీడి మామిడి పిక్కల ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నది ప్రస్తుతం ఎన్ని యూనిట్లు పనిచేయుచున్నది ఆయన ఆరా తీశారు. అదేవిధంగా కొన్ని జీడి మామిడి పిక్కల ప్రాసెసింగ్ యూనిట్లకు కరెంట్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని వెలుగు ఎపిడి ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి జీడి మామిడి పిక్కల ప్రాసెసింగ్ యూనిట్లకు కరెంట్ కనెక్షన్ వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. పీఎం జన్మన్ పథకం ద్వారా ఎన్ని కుటుంబాలకు కరెంట్ మీటర్లు ఏర్పాటు చేసింది, అదేవిధంగా ఏజెన్సీలో ఎన్ని సోలార్ కరెంట్ కనెక్షన్లు ఏర్పాటు చేసింది ఆయన ఆరా తీశారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంలో పీఎం జన్మన్ పథకం ద్వారా ఎన్ని పనులు మంజూరు అయినవి, ఎన్ని పనులు పూర్తి చేసింది, ఇంకా ఎన్ని పనులు పూర్తి చేయవలసింది ఎప్పటిలోగా పనులు పూర్తి చేయుచున్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలో గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ విభాగంలో ఎన్ని గృహాలు మంజూరైనవి ఎన్ని గృహాలు పూర్తి చేసింది ఇంకెన్ని గృహాలు పూర్తి చేయవలసి ఉన్నది ఎప్పటిలోగా పనులు పూర్తి చేయుచున్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలోని ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పీఎం జన్మన్, జల జీవన్ మిషన్ ద్వారా ఎన్ని పనులు మంజూరైనవి ఎన్ని పనులు పూర్తి చేసింది ఇంకా ఎన్ని పనులు పూర్తి చేయవలసినది ఎప్పటిలోగా పనులు పూర్తి చేయుచున్నది ఆయన ఆరా తీశారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా ఏజెన్సీలో ఎన్ని రోడ్లు మంజూరు అయినవి ఎన్ని భవనాలు మంజూరైనవి ఎన్ని పూర్తి చేసినది ఇంకా ఎన్ని పూర్తి చేయవలసి ఉన్నది ఎప్పటిలోగా పనులు పూర్తి చేయుచున్నది ఆయన ఆరా తీశారు. స్పెషల్ మైనర్ ఇరిగేషన్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా ఏజెన్సీలోని గిరిజన రైతులకు సాగునీరు అందించే విధంగా ఎన్ని పనులు మంజూరైనవి ఎన్ని పనులు పూర్తి చేసింది ఇంకా ఎన్ని పనులు పూర్తి చేయవలసి ఉన్నది ఎప్పటిలోగా పనులు పూర్తి చేయుచున్నది ఆయన ఆరా తీశారు. రంపచోడవరం సమీపంలోని భూపతిపాలెం ప్రాజెక్టు ద్వారా ఎంతమంది గిరిజన రైతులకు సాగునీరు అందించుచున్నది ఆయన ఆరా తీశారు. వివిధ ఇంజనీరింగ్ విభాగాల ద్వారా మంజూరైన పనులు వేగవంతంగా పూర్తి చేయించే బాధ్యత సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై ఉందన్నారు. ఈమంజూరైన పనులు వేగవంతముగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ఏపీవో డి.ఎన్.వి.రమణ, అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ డేవిడ్, వైద్యాధికారులు జి.శిరీష, కేథరిన్, డిప్యూటీ తహసిల్దార్ స్వామి, ఎస్ఓ మార్తమ్మ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి.వెంకటరమణ, రమేష్, సుబ్బారావు, శివ, భవాని, జేఈ ఆచారి, పీఎంయు అధికారిణి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ఓటీపీ గోల – నిరసన జ్వాల



**– రెండో రోజు విజయవంతంగా పెన్ డౌన్ – నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు**

**అనపర్తి, మేజర్ న్యూస్** : రిజిస్ట్రేషన్ వ్యవస్థలో నూతనంగా ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 లోని కొన్ని విధానాలు ప్రజలకు కష్టతరంగా ఉన్నాయని, అందులో భాగంగా కచ్చిదారులకు ఓటిపిలు తప్పనిసరి చేయడం వల్ల అనేకమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మన రాష్ట్రంలో సెల్ ఫోన్ ఉపయోగించడం తెలియని ప్రజలు కూడా ఉన్నారని, ఆ విషయం ప్రభుత్వం గ్రహించాలని అట్లే డేటా ఎంట్రీలో కొన్ని మార్పులను తీసుకురావాల్సిన అవసరం ఉందని ఈ విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు గత రెండు రోజులుగా రాష్ట్రంలోని దస్తావేజు లేఖర్లు, ప్రజలు సంయుక్తంగా నిరసన తెలిపేందుకు రాష్ట్రస్థాయిలో పెన్ డౌన్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అందులో భాగంగా అనపర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద శనివారం రెండో రోజు పెన్ డౌన్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రెండు రోజులు రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి. ఈ సందర్భంగా అనపర్తి వస్తాయో లేఖలు మాట్లాడుతూ ఇప్పటికైనా రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు, అధికారులు స్పందించి ప్రజలకు గాని, దస్తావేజు లేఖర్లకు గాని ఇబ్బంది లేకుండా సజావుగా రిజిస్ట్రేషన్లు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి దస్తావేజు లేఖర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం డా.సునీత



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏలేశ్వరం నందు వృక్ష శాస్త్ర విభాగ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. సునీత ముఖ్య అధితిగా పాల్గొని బొటానికల్ గార్డెన్ లో తొలి మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్ధులను ఉద్దేశించి ప్రసంగిస్తు భూమి పై ఉన్న ప్రతి జీవి ప్రత్యక్షంగా, పరోక్షంగా మొక్కలపై ఆదారపడి జీవించాలని మొక్కలు లేకపోతే జీవరాసుల మగుగడ సాధ్యం కాదని, మొక్కలు మానవులకు, జంతువులకు ఆహారాన్ని, పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, పప్పులు, నూనెగింజలు, వస్త్రాలు, ఔషధాలు,ఆక్సిజన్. గాలి శుద్ధీకరణ, నేలసంరక్షణ, వాతావరణనియంత్రణ, జీవవైవిధ్యం వంటి అంశాలు మొక్కల ద్వారానే జరుగుతాయన్నారు. మనవంతుగా భావితరల మనుగడకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించి వాతావరణ కాలుష్యాన్ని, ఆహార కొరతను తగ్గించాలని కోరారు. మొక్కలను నాటి పెంచితే అన్నీ జీవరాసులను పెంచినట్టేనని తెలియజేశారు, కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసినా బొటానికల్ గార్డెన్ లో సుమారు 200 మొక్కలు అధ్యాపక,అధ్యాపకేతర విద్యార్థులు నాటారు.వీటిలోఎర్రచందనం, జామ, జీడిమామిడి, మామిడి,మారేడు, నేరేడు, దానిమ్మ, సపోట,ఉసిరి,సైకాస్, జామియా, అరకేరియ, కార్డిలీన, హెమిలియ, జంథోస్టెమొన్, సెర్బెర, ముర్రయ,పెడిలాన్థస్, బోగన్విల్లియ,ప్లూమేరియా, వంటి మొక్కలను నాటడం జరిగినది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె వేంకటేశ్వర రావు, అధ్యాపకులు డా. మదీనా, డా. శివ ప్రసాద్, శ్రీలక్ష్మి, వీరభద్ర రావు, డా. బంగార్రాజు, సతీశ్, మేరీ రోజలీనా, పుష్పా, రాజేష్ మరియు అధ్యాపకేత సిబ్బంది ధర్మ రాజు , దివ్య, రామలక్ష్మి కమల, కళావతి , పెద్ద సంఖ్యలో విద్యార్దిని విద్యార్దులు పాల్గొన్నారు.

# ఇంటి దొంగతనాల ముఠా అరెస్టు

**– రూ.75,000 విలువైన సొత్తు స్వాధీనం**



**అన్నవరం, మేజర్ న్యూస్** : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను అన్నవరం పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.75,000 విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. కాకినాడ జిల్లా ఎస్సీ జి.బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దాపురం ఎస్ఓపీఓ హరి రాజు, ప్రత్తిపాడు సీఐ సూర్య అప్పారావు పర్యవేక్షణలో అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు మరియు సిబ్బంది ఈ ఆపరేషన్ నిర్వహించారు. సెప్టెంబర్ 20, 2025, శనివారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో శంఖవరం మండలం, కత్తిపూడి గ్రామం శివారులోని వై జంక్షన్ వద్ద ఈ నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్టు తెలిపారు. పట్టుబడిన వారి నుంచి ఒక జత వెండి పట్టీలు, ఒక వెండి చెంబు, ఒక టీవీ స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై శ్రీహరిబాబు తెలిపారు. ఎస్పీ ఈ కేసు చేదించిన అన్నవరం ఎస్సై శ్రీ హరిబాబుని అభినందించారు.

## గ్రీన్ ఆంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**– పెరవలి మండల ప్రత్యేక అధికారి సునీల్ వినయ్**



**పెరవలి, మేజర్ న్యూస్:** గ్రీన్ ఆంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెరవలి మండల స్పెషల్ ఆఫీసర్ సునీల్ వినయ్ అన్నారు. సెప్టెంబర్ 20 తేదీ శనివారం పెరవలి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్, పెరవలి కార్యాలమునందు మొక్కలు నాటి, పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో మండల ప్రత్యేధికారి ఎం.సునీల్ వినయ్ మండల అభివృద్ధి అధికారిణి కేయుఆర్ఎల్ పద్మజ, డిప్యూటీ ఎమ్పిడిఓ వెంకటరమణ, ఎంఈఓ నూర్జాన్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్, హౌసింగ్ ఏఈ సతీష్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలి

**– జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా**



**కొత్తపేట, మేజర్ న్యూస్** : ప్రతి విద్యార్థి తమ భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా అన్నారు.మండలంలోని చప్పిడివారిపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా స్వచ్ఛత పక్వాడలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. మొక్కలను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని విద్యార్థులకు ఉద్బోధించారు.పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల క్లాసులు సందర్శించి నోట్ బుక్స్,మార్కుల వివరాలను పరిశీలించి బాగా చదివి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సూచించారు.మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.అరుణశ్రీ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అరసం మరియు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో మహాకవి గురజాడ 163వ జయంతి, ఆరుద్ర శత జయంతి వేడుకలు

**– ఆరుద్ర పరిశోధనా పటిమ అనన్య సామాన్యం**
**– డాక్టర్ జోస్యుల కృష్ణబాబు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) తెలుగు శాఖ మరియు కాకినాడ అభ్యుదయ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో "మహాకవి గురజాడ 163 వ జయంతి, ఆరుద్ర శత జయంతి వేడుకలు వేడుకలు" నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖధిపతి తేజేశ్వరరావు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో గురజాడ జయంతి మరియు ఆరుద్ర శత జయంతి వేడుకలు జరిగాయి. జ్యోతి ప్రజ్వలన, దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా అనే దేశభక్తి గేయంతో ప్రారంభమైన ఈ వేడుకలను అరసం కార్యదర్శి పసుమర్తి పద్మజ వాణి పర్యవేక్షించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన అరసం కాకినాడ శాఖ అధ్యక్షులు పి సుబ్బరాజు ఆరసం భావజాలాన్ని విద్యార్థులకు తెలియజేసి, శాస్త్ర సాంకేతిక అంశాలతో పాటు తెలుగుకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నందుకు ఆదిత్య యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవి ఎల్ నాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర కవులలో ఆరుద్ర, గురజాడ చాలా ప్రధానమైన కవులని అన్నారు. దేశభక్తి గేయం ద్వారా నాటి ప్రజలను ఏకం చేసే గొప్ప ప్రయత్నానికి కంకణం కట్టుకున్నారని తెలిపారు. ముఖ్య వక్తగా విచ్చేసిన సాహితీ స్రవంతి అధ్యక్షులు, విశ్రాంత ఆచార్యులు డాక్టర్ జోస్యుల కృష్ణ బాబు ఆరుద్ర సమగ్ర సాహిత్యం పై ప్రసంగించారు, ఆరుద్ర పరిశోధనా పటిమ అనన్య సామాన్యం అని అన్నారు. అడుగుజాడ గురజాడ అనే అంశంపై ప్రసంగించిన వి ఎస్ ఆర్ ఎస్ సోమయాజులు మానవతావాదానికి నిలువెత్తు రూపం మన గురజాడ అని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన మరియు ఆరుద్రగేయాల పోటీలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అరసం బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో అరసం సలహాదారు వేదుల శిరీష , అరసం సభ్యులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేద్దాం

**– సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, కమిషనర్ రాజు**




**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ రాజులు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం శీలంవారి సావరం గ్రామంలో పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ తయారు చేస్తుందన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పౌరులంతా భాగస్వామ్యం కావాలన్నారు. అలాగే ప్లాస్టిక్ నియంత్రణలో ప్రజలు ముందుకు రావాలని కోరారు. మన జీవితాల్లో ప్లాస్టిక్ ఓ భాగం అయిపోయిందని, ప్లాస్టిక్ అనర్థాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలపై దృష్టిసారించాలని కోరారు. కమిషనర్ రాజు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్లాస్టిక్, ఫ్లెక్సీల వాడకం విచ్చలవిడిగా పెరిగిపోయిందన్నారు. ప్లాస్టిక్‌తో సమాజానికి ముప్పు ఉందని, విద్యార్థులు, విద్యావంతులు ఈ విషయమై విస్తృత ప్రచారం చేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా చూడాలని కోరారు. ప్రభుత్వం నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్, కూటమి పార్టీ నాయకులు సలాది నాయుడు మాస్టర్, ఉండవిల్లి శివ, కడియాల రాఘవన్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, బుంగా రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

**– పాటంశెట్టి సూర్యచంద్ర ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** న్యాయం కోసం,సమస్యకు పరిష్కారం దొరక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరిని ప్రజా సమస్యల పరిష్కార పర్యటన కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు పరిశీలించి సమస్య పరిష్కారానికి బాధితులకు తోడుగా అండగా ఉంటూ సమాజ సేవ చేయడమే ప్రధాన లక్ష్యమని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకునే క్రమంలో అనారోగ్యంతో ఉన్న అడబాల సూర్యకాంతం గారి కాలు తొలగించడం వల్ల మంచానికే పరిమితం అయ్యారు వికలాంగు పెన్షన్ కోసం ప్రయత్నించినా రాలేదని వారి సమస్యలు తెలిపారు సదరం సర్టిఫికెట్ ఏర్పాటు చేయించి పింఛన్ వచ్చేలా ఏర్పాటు చేస్తామని వారికి ధైర్యం చెప్పారు. భర్త అనారోగ్యంతో రెండు సంవత్సరాల క్రితం మరణించారని నేటి వరకు పింఛన్ రాకపోవడం వల్ల కుటుంబం గడవడం ఇబ్బందిగా ఉంటుందని సలాది సత్యవతి గారు తమ ఆవేదన తెలిపారు అధికారులకు సమస్య వివరించి పింఛన్ వచ్చే విధంగా ఏర్పాటు చేస్తానని ధైర్యం చెప్పారు. ప్రమాదంలో కన్ను ,కాలు కోల్పోయి గత పది సంవత్సరాల నుండి పింఛన్ తీసుకుంటున్న రేపల్లె పెద్ద కొండరాజులు గారికి సదరం సర్టిఫికెట్ లో 40 శాతం ఉందని అధికారుల వద్ద నుండి వచ్చిన నోటీసుతో పింఛన్ ఆగిపోతుందేమో అని ఆందోళన పడుతున్న వారి కుటుంబానికి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది. అనారోగ్యంతో ఉన్నవారికి మెరుగైన వైద్యం కోసం డాక్టర్లతో మాట్లాడటం, గ్రామంలో మురికి నీటి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయడం వంటి ఎన్నో కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కార పర్యటన మిత్రులు, అధికారుల సహకారంతో ముందుకు నిరంతరం సాగుతుందని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు.

## ఆర్డీఓ కార్యాలయంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర



**ఎద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. శనివారం ఆర్డీఓ కార్యా లయం ఆవరణలో ఆర్డీఓ కె.శ్రీరమణి మొక్కలు నాటి ప్రతీఒక్కరూ పర్యావరణం సమతుల్యత కోసం మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఓ మాధవరావు, డిటి భానుకుమార్, విజయ కుమారి, నారాయణ, రాధ, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దివిలి పంచాయతీని పరిశీలించిన డిప్యూటి ఎంపిడిఓ





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం దివిలి పంచాయతీని డిప్యూటి ఎంపిడిఓ శేఖర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుద్య పనులను పరిశీలించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామ ంలో డ్రైన్‌లలో మురుగునీరు నిల్వ ఉండకుండా, చర్యలు తీసు కోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని పారిశుద్య కార్మికులకు తడిచెత్త– పొడి చెత్తను అందజేసి గ్రామాన్ని క్లీన్ విలేజ్‌గా తీర్చిదిద్దాలని ఉద్ఘాటించారు. దీనిలో భాగంగా గ్రామస్థులకు అవగాహన కల్పించి, పరిశుభ్రతపై చైతన్యం కల్పించారు. గ్రామంలో పలు వీధులలో డిప్యూటి ఎంపిడిఓ తిరిగి చెత్త సేకరణ, ఎస్‌డబ్లూపి షెడ్‌ను పరిశీలి ంచారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ నక్కా సత్యనారా యణమూర్తి, పంచాయతీ, పారిశుద్య సిబ్బంది ఉన్నారు.

## డ్వాక్రా ఖాతాలు రాజవరం బ్యాంక్‌కు తరలించాలి




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** పేరవరం డ్వాక్రా సంఘాల పొదుపు ఖాతాలు రాజవరం కెనరా బ్యాంకులో లావాదేవీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పేరవరం డ్వాక్రా పొదుపు సంఘాలు తీర్మానించాయి. శనివారం పేరవరంలో గ్రామానికి చెందిన 103 స్వయం సహాయక సంఘాల ప్రేసిడెంట్లు, సెక్రటరీలు, సచివాలయం వద్ద సర్పంచ్ గంటి విజయభారతి రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి. కార్యనిర్వాహక కార్యదర్శి ముళ్ళపూడి భాస్కరరావు, కెనరా బ్యాంకు మేనేజర్ సంతోష్ కుమార్, చీఫ్ మేనేజర్ జగన్నాథ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. పేరవరం గ్రామానికి చెందిన పొదుపు సంఘాల ఖాతాలు పులిదిండి గ్రామంలోని యూనియన్ బ్యాంకులో నిర్వహించడం వల్ల అనేక ప్రయాసలు పడవలసి వస్తుందని డ్వాక్రా సంఘాలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. పులిదిండి యూనియన్ బ్యాంక్ పేరవరం గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండటం వలన డ్వాక్రా మహిళలు పొదుపు ఖాతాల నిర్వహణకు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి చర్చించారు. పేరవరం గ్రామ డ్వాక్రా పొదుపు ఖాతాలు సమీపంలో ఉన్న రాజవరం కెనరా బ్యాంకుకు తరలించాలని సమావేశంలో తీర్మానించారు. డిఆర్డిఏ ఏపిఎం గంగాధర్, సీసీ పైడి రాజు, వివోఏలు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి



- అతివలు ఆరోగ్యంగా ఉంటేనే మెరుగైన సమాజం
- స్వస్త్ నారి సశక్త అభియాన్ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు సత్యం, కమిషనర్ రాజు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** మహిళల ఆరోగ్య భద్రత కోసం, వారిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం సాధించవచ్చని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ కె.వి.వి.ఆర్.రాజు లు పేర్కొన్నారు. స్వస్త్ నారీ సశక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా శీలంవారి సావరం గ్రామంలో డాక్టర్ సుధీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు అన్ని గ్రామీణ, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏరియా హాస్పిటల్, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించి వైద్య సేవలు అందిస్తారన్నారు. ముఖ్యంగా మహిళల్లో గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిపై అవగాహన కల్పిస్తారన్నారు. అలాగే మహిళలు, కిషోర్ బాలికలలో రక్తహీనతను గుర్తించి తగు చికిత్స అందిస్తారన్నారు. గర్భిణీ స్త్రీలకు, కిషోర్ బాలికలకు రక్త పరీక్షలు, పిల్లలలో సికిల్ సెల్ ఎనీమియా గుర్తించి వారికి చికిత్స అందిస్తారన్నారు. మహిళలు కిషోర్ బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా యుక్త వయసు బాలికలు మహిళలు ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. అలాగే రక్త పరీక్షలు నిర్వహించడం, ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం, వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం, గర్భిణీ స్త్రీలకు ఎం.సి.పి. కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలును మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ మహిళలు తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలపై సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎస్.కే.పి.పీ. ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కూటమి పార్టీ నాయకులు కడియాల రాఘవన్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, బుంగా రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి



సామార్లకోట, మేజర్ న్యూస్ : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సాయి రామకృష్ణ విద్యార్థి దశ నుండి పరిసరాల పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణ కు కృషి చేయడం ద్వారా స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్థానిక పి ఎం శ్రీ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురం ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయిరామ కృష్ణ పేర్కొన్నారు. మూడో శనివారం హైస్కూల్ లో హెచ్ ఎం ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు శ్రమదానం తో పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. మొక్కలు నాటి గ్రీనరీ అవశ్యకత పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే జి భవాని, ఎన్ హరనాథ్, పి నిర్మల సిహెచ్ లక్ష్మీ దుర్గ, పి బ్రహ్మానందం , పి. డి. పి. సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అధ్యక్షతన సుపోషిత్ భారత్, సక్షమ్ భారత్ కార్యక్రమం



అల్లవరం,మేజర్‌న్యూస్ : బోడసకుర్రు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన 8వ రాష్ట్రీయ పోషణ మాసం-2025 సుపోషిత్ భారత్, సక్షం భారత్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ పోషకాహారం యొక్క ప్రముఖ్యత మరియు గర్భిణీలు, బాలింతలు కిషోరి బాలికలు తీసుకోవలసిన ఆహారం గురించి వివరించినారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వర రావు, పాలకవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, అడపా శ్రీను, ఓలేటి పరమేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు రోళ్ళ శ్రీను, తెలుగు యువత అధ్యక్షులు ముత్యాల బాబీ, దొమ్మేటి రాధాకృష్ణ, మొయిల గణపతి, రొక్కాల నాగేశ్వరావు, పంచాయితీ కార్యదర్శి బి.ఆదిశంకరం, గ్రేడ్ 5 కార్యదర్శి డి.బాబ్జి, సచివాలయం ఉద్యోగులు, పంచాయితీ సిబ్బంది,సీడీపీఓ వై.కె.డి రమాదేవి, ఐసీడీస్ సూపెర్వైజర్ సిహెచ్.వెంకట లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు ఎమ్.అనంత లక్ష్మి, ఎ.విజయకుమారి, కె.భవాని, ఎస్.వెంకట లక్ష్మి, కె.ఝాన్సీ లక్ష్మి, డి.కృష్ణవేణి, వై.దుర్గా భవాని పాల్గొన్నారు.

# చెడు వ్యసనాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు



- సర్పవరం ఎస్ఐ శ్రీనివాస్
- జెఎన్టీయుకెలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో అలూమ్ని ఆడిటోరియం నందు జెఎన్‌టియుకె & యుసిఇకె ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌లు మరియు జిల్లా పోలీసు విభాగం సంయుక్త ఆధ్వర్యంలో 'యాంటీ ర్యాగింగ్, మద్యం మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు సైబర్ బెదిరింపుల వలన పెరుగుతున్న సవాళ్లు' అనే అంశంపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి సర్పవరం ఎస్ఐ శ్రీనివాస్ రీసోర్స్‌పర్సన్‌గా విచ్చేశారు. సర్పవరం ఎస్ఐ శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో ఉజ్వల భవిష్యత్తును అందించే విద్యార్థి దశను విద్యార్థులు అందరూ సక్రమంగా సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. ర్యాగింగ్ మహమ్మారిని పారద్రోలాలని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టరీత్యా కఠినమైన శిక్షలకు గురవుతారన్నారు. అలాగే చెడు వ్యసనాల బారిన పడకుండా ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యనభ్యసించాలని సూచించారు. మాదకద్రవ్యాల వలన విద్యార్థుల బంగారు భవిష్యత్తు చెడిపోతుందని, అందువలన డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలు, యువత తమ స్మార్ట్ ఫోన్‌లకు వచ్చే అనుమానాస్పద లింక్‌లను తెరవకుండా సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలన్నారు. స్మార్ట్ ఫోన్‌ను వినియోగించేటపుడు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అపరిచిత ఫోన్ కాల్స్‌కు, అనుమానస్పద లింక్‌లకు దూరంగా ఉండాలన్నారు. ప్రస్తుత తరుణంలో డిజిటల్ అరెస్ట్, ఉద్యోగ మోసాలు, కెవైసి మోసాల పేర్లతో సైబర్ మోసాలు జరుగుతున్నాయని, వీటిపై అవగాహన పెంపొందించుకుని కుటుంబ సభ్యులకు, మిత్రులకు సైబర్ భద్రతపై తగు జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆచార్యులు, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణబాబు, కానిస్టేబుల్స్ రెడ్డి, సత్యనారాయణ, బుజ్జిబాబు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు కె.రమణాజీ, ఎం.వి.ఎస్.వి.కిరణ్మయి, డా. పి.వీరలక్ష్మి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిజిహెచ్‌లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర




**కాకినాడ, మేజర్ న్యూస్ :** గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి నందు వివిధ రకాల కార్యక్రమంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ను హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే క్రమంలో గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి నందు మొక్కలు నాటడం జరిగినది.స్వస్థనారి స్వసక్త పరివార్ కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి నందు తల్లి బిడ్డల ఆరోగ్యము సంరక్షించే దిశగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది దీనిలో భాగంగా క్యాన్సర్ నివారణ రక్తహీనత మహిళలలో రక్తహీనత గుర్తింపు మరియు నివారణ క్షయ వ్యాధి నివారణ, యుక్త వయసు వారిలో మరియు చిన్నపిల్లలలో స్థూలకాయలను నివారించుటకు తీసుకొనవలసిన జాగ్రత్తలు మరియు ఆహారపు అలవాట్లు గురించి సలహాలు, మానసిక ఇబ్బందులు చిన్న పిల్లల ఆరోగ్యం పరిరక్షణ మొదలగు ఇబ్బందులను గుర్తించి వారికి మందులు ఇవ్వడం జరిగినది.రక్తదాన శిబిరము నిర్వర్షించి రక్తం యొక్క ప్రాముఖ్యత మరియు రక్త దానం యొక్క ఆవశ్యకత గురించి తెలుపుతూ ర్యాలీని నిర్వహించడం జరిగినది.కార్యక్రమాలలో డిప్యూటీ కలెక్టర్ మరియు అడ్మినిస్ట్రేటర్ ఎన్.శ్రీధర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.శ్రీనివాసన్, సి.ఎస్.ఆర్.ముండా. మెహర్, డా. అనురాగ్మయి, డా. సుజాత, డా. రాజేశ్వరి, డా. వరప్రసాద్, డా.యమున, డా.లావణ్య, డా.వినీలా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1 కల్పన మౌళి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రతో పచ్చదనం పరిశుభ్రత



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పచ్చదనం పరిశుభ్రత సాధించ వచ్చని ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్ అన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పచ్చదనం పరిశుభ్రత సాధిస్తామని ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. 'గ్రీన్ ఆంధ్రప్రదేశ్' లో భాగంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద వివిధ రకాల మొక్కలు నాటారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా చెట్లు విరివిగా నాటడం, శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించే అవకాశం అందరికీ లభిస్తుందని, ప్రతి ఒక్కరు తమ ఇల్లు, వీధి, గ్రామం పరిశుభ్రంగా ఉంచడం తో పాటు చెట్లు నాటి పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకర వాతావరణాన్ని అందించ వచ్చని పిలుపునిచ్చారు. ప్రజలందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో డిప్యూటి ఎంపిడిఓ యు.చంద్ర శేఖర్, ఎపిఒ సి.హెచ్.విజయ రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని నక్షత్ర పూజలు



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి జన్మ నక్షత్రం మఖ సందర్భంగా అభిషేకములు ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున మూడు గంటలకు వేదపండితులు ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు గర్భాలయంలో ఉన్న శ్రీ స్వామి, అమ్మవారిని, పరమేశ్వరుడిని సుప్రభాత సేవతో మేల్కొల్పి అభ్యంగన స్నానం ఆచరింపజేసి అనంతరం మహన్యాస రుద్రాభిషేకం, పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన పట్టు వస్త్రములు ధరింపజేసి, వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పములతో సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు 7 గంటలకు దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి 9 గంటలకు శ్రీ స్వామి, అమ్మవారి పేరు మీద ఆయుష్ హోమం నిర్వహించారు.

# ప్రతిఒక్కరూ పచ్చదనం, పరిశుభ్రతను పాటించాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్** : పచ్చదనం పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా గ్రీన్ కాకినాడ లక్ష్యాన్ని సాధించవచ్చుని కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జీ.వీరపాండ్యన్ పేర్కొన్నారు. శనివారం కాకినాడ పట్టణం 17వ వార్డు, జగన్నాథపురం గాంధీ సెంటినరీ పాఠశాల కూడలి వద్ద జరిగిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం గ్రీన్ ఏపీ కార్యక్రమం కింద మొక్కలు నాటారు.

జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని "గ్రీన్ ఏపీ – అటవీకరణ ద్వారా పచ్చదనాన్ని ప్రోత్సహించండి" అనే థీమ్ తో ప్రత్యేక కార్యక్రమాలు జిల్లా అంతటా సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీదుగా ఒక మొక్కను నాటాలని ఆయన పిలుపునిచ్చారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించవచ్చని ఆయన తెలిపారు.

ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కడ చూసినా నేలా, నీరు, గాలి కలుషితం అయిపోయాయన్నారు. భవిష్యత్తు తరాలకు కలుషితం లేని వాతావరణాన్ని అందించాలంటే అందరు పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన పెంపొందించు కోవాలని ఆమె తెలిపారు. స్వచ్ఛమైన పర్యావరణంపైనే మానవుని జీవితాలు ఆధారపడ్డాయనే ముఖ్యమైన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. తమ కుటుంబం నుంచే ప్లాస్టిక్ వాడకం నిషేధించడం ప్రారంభించాలని ఆమె సూచించారు.కాకినాడ పట్టణం ఎమ్మెల్యే వనమాడి వేంకటేశ్వర రావు మాట్లాడుతూ గ్రీన్ కాకినాడ సాధనకు పట్టణ వాసులు అందరు కృషి చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతా అని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి ఇంటి ముందు ఒక మొక్కను నాటాలని ఆయన పిలుపునిచ్చారు. దీని ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అన్నిటిని సక్రమంగా అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సంక్షేమం – అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర సాధించే దిశగా ముందుకు తీసుకు వెళున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మెప్మా పీడీ బి.ప్రియంవద, కాకినాడ నగరపలక సంస్థ అదనపు కమిషనర్ కేపీ.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసు, సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరావు, డీఎంహెచ్ఓ డా.జె.నరసింహ నాయక్, ఎంహెచ్ఓ డా.పృథ్వీ చరణ్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనతండాలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : మండలంలోని రాజవొమ్మంగి పంచాయతీకి చెందిన గిరిజన తండా అప్పలరాజుపేట గ్రామంలో శనివారం స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా వైద్య శిబిరంనిర్వహించారు. స్థానిక పీహెచ్ సి వైద్యులు సతీష్ 127 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. పీఎం మోడీ జన్మదినం ను పురస్కరించుకొని మహిళలకు సంబంధించి అన్ని పరీక్షలు నిర్వహించాలనేదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని వైద్య అధికారి సతీష్ అన్నారు. సీజనల్ వ్యాధులు పట్లఅప్రమత్తం గా ఉండాలని, కాచి చల్లార్చి వడకట్టిని నీటినే ప్రతి ఒక్కరు వాడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. గ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి, మండలటిడిపి అధ్యక్షులు, ఏపీ ఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, టీడీపీ మండల మహిళఅధ్యక్షురాలు ముప్పన సావిత్రి, వార్డు మెంబర్ దేవాడ దేవి పాల్గొనగా సి హెచ్ ఓ పద్మావతి, హెచ్ వి రామాభాయ్, ఎమ్మెల్ హెచ్ పి రామారావు , లక్ష్మణ్ , రేవతి ,దేవి, ఏ ఎన్ ఎం లు పాప , సరస్వతి ఆశ వర్కర్లు నూకరత్నం,కె చెల్లయమ్మ, పి సీత, పి రామాయమ్మ,అంగన్వాడీ టీచరు కుమారి,104 డి ఈ ఓ శ్రీనివాస్,పైలెట్ శివ కనకరాజు సేవలు అందించారు.

# ఈనెల 22వ తేదీ నుండి దసరా మహోత్సవాలు



అమలాపురం, మేజర్ న్యూస్ : దేవీ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమలాపురం మెయిన్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు శనివారం ఉదయం వాసవి ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తెలియజేశారు. వివిధ కార్యక్రమాలలో భాగంగా 22వ తేదీ సోమవారం ఉదయం అమ్మవారిని వెండి పల్లకిలో ఊరేగింపుగా 108 కలశలతో ఆర్యవైశ్య మహిళలచే అభిషేకజలంతో అమ్మవారి ఆలయమునకు వచ్చి ఉత్సవ మూర్తికి అభిషేకం చేయనున్నట్లు, ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటలకు లలితా పారాయణం, 24వ తేదీ ఉదయం భగవద్గీత పారాయణం, 25వ తేదీన 102 మంది కన్య పిల్లలచే కలశ పూజ, 26వ తేదీ సాయంత్రం 6 గంటలకు వాసవి సిస్టర్ పామాడి నాగమణి మనోహర్ చే నాదనీరాజనం, 27వ తేదీ సామూహిక లలితా సహస్ర పారాయణం, 28వ తేదీ ఉదయం 9గంటలకు భగవద్గీతపై పోటీలు, సౌభాగ్య వర్ధన సామూహిక కలశ, లక్ష కుంకుమార్చన, 29వ తేదీ పిల్లలచే శ్రీ సరస్వతీ పూజ, వచ్చేనెల 1వ తేదీ డాక్టర్ కడిమెళ్ళ వరప్రసాద్ చే ముగ్గురమ్మల మూలపుటమ్మ ఆధ్యాత్మిక ప్రవచనం వంటి కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు అమ్మవారిని విజయవాడలో కనకదుర్గ అమ్మవారిని దసరా నవరాత్రుల్లో ఏ ఏ రూపాల్లో అలంకరిస్తారో శ్రీ వాసవి మాతను కూడా అమలాపురంలో ఆయా రూపాలను అలంకరించడంతోపాటు ఈనెల 26వ తేదీ శుక్రవారం అమ్మవారు 3 కోట్ల రూపాయల పైబడి కొత్త కరెన్సీ నోట్లతో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిగా దర్శనం ఇవ్వనున్నట్లు కావున భక్తులందరూ అమ్మవారిని దర్శించి తరించవలసిందిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు యెండూరు వేంకట్రామయ్య, అధ్యక్షుడు నంబూరి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి నంబూరు నరేష్, కోశాధికారి కొమ్మూరి ప్రసాద్, ఉత్సవ కమిటీ చైర్మన్ అప్పన వీరన్న, కో చైర్మన్లు పచ్చిగోళ్ళ సోమరాజు, నూలు శ్రీనివాసు, సంఘ ముఖ్య సలహాదారులు వంకాయల కాశీ, యెండూరి నాగేశ్వరరావు, వరదా సూరిబాబు, సలహా గారు నూలు కృష్ణ పీఆర్ఓ కాళ్ళకూరి బుజ్జి, లీగల్ సెల్ సలహాదారు నంబూరి మూర్తి, అదనపు కార్యదర్శి కాళ్ళకూరి కుమార్, అదరపు కోశాధికారి యర్రమిల్లి సత్తిబాబు, కార్తీక సమారాధన కమిటీ చైర్మన్ సింగంశెట్టి కుమార్ తదితరులు పాత్రికేయుల సమావేశంలో పాల్గొని తెలియజేశారు.

## జెఎన్టీయుకెలో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'




**కాకినాడ, మేజర్ న్యూస్** : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం ఉదయం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా యుసిఇకెలోని ఇంజనీరింగ్ విభాగాల వద్ద పచ్చదనాన్ని పెంపొందించేందుకు గాను మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) యూనిట్‌ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా యుసిఇకెలోని ఇంజనీరింగ్ విభాగాల వద్ద మొక్కలను నాటారు.

ఈ కార్యక్రమంలో యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్స్ ప్రొ.ఎం.స్వరూపారాణి, ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు, జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డా.జి.శ్యామ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు ఎన్.రమణాజి, ఎమ్.వి.ఎస్.వి.కిరణ్మయి, డాక్టర్ పి.వీరలక్ష్మి, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్త జనంతో పులకించిన వాడపల్లి వెంకన్న క్షేత్రం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి క్షేత్రం భక్తజనంతో పులకించింది. చెందన స్వరూపుడు శ్రీ శ్రీనివాసుడు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు దర్శనమిచ్చి అభయ ప్రదానం చేశారు. ఆలయ ఆవరణ అంతా భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగింది. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.60 లక్షలు సమకూరింది. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## 22 నుంచి మరిడమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ పేర్కొన్నారు. శనివారం దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త మండలి చైర్మన్ శ్రీహర్ష ఛాంబర్‌లో శరన్నవరాత్రుల ఏర్పాట్లుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించేందుకు పట్టణ ప్రముఖుల సహకారాన్ని తీసుకుంటున్నామని రూ.10, రూ.2 కాయిన్‌లతో అమ్మవారికి దండలు తయారుచేసి అలంకరించనున్నట్లు తెలిపారు. ప్రతీరోజు అమ్మవార్కి విశేష పూజలు, కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రమణ, క్రాంతివీర్, తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యల సాధనకై దశలవారీ ఆందోళన




**– విద్యుత్ కార్మికులచే రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల కార్మికుల ఉమ్మడి ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు దీర్ఘకాలిక సమస్యల సాధనకై దశలవారీ ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఈరోజు 20వ తేదీ సెప్టెంబర్ 2025న కాకినాడ విద్యుత్ సర్కిల్ ఆఫీస్ ప్రాంగణం వద్ద విద్యుత్ కార్మికులచే రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వారికి మద్దతుగా సుమారు 150 మంది తమ యొక్క సంఘీభావాన్ని తెలియజేస్తూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం ఇంతకుముందే అంగీకరించినప్పటికి క్షేత్రస్థాయిలో అమలు చేయని పలు డిమాండ్ల సాధన కొరకు ఈ దశలవారీ ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముఖ్యమైన డిమాండ్లుగా ఉద్యోగులకు ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్ పెన్షన్ విధానానికి అమలు చేయడానికి, జేఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగులను సంస్థలో విలీనం చేసి ప్రమోషన్లు కల్పించడానికి, త్రైపాక్షిక ఒప్పందానికి విరుద్ధంగా ఇచ్చిన నూతన సర్వీస్ రెగ్యులేషన్స్ రద్దు చేయడానికి, పెండింగ్ లో ఉన్న డిఏ లను విడుదల చేయడానికి, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేయుట జరిగింది.

ఈ కార్యక్రమానికి వివిధ యూనియన్లు, అసోసియేషన్ల నాయకులు వి.బాల కుమార్ చైర్మన్ కాకినాడ డివిజన్, బి.పైడిరాజు కన్వీనర్ కాకినాడ డివిజన్, ఎస్.మురళీకృష్ణ చైర్మన్ జగ్గంపేట డివిజన్, ఎన్.ఎస్.నాయుడు కన్వీనర్ జగ్గంపేట డివిజన్, కె.బాబి చైర్మన్ పెద్దాపురం డివిజన్, ఎం. సూర్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్, డిప్లమో ఇంజినీర్స్ అసోసియేషన్, జి.శ్రీనివాస్ ప్రెసిడెంట్ 1104 యూనియన్, కే.జే. వెస్లీ, అధ్యక్షులు 327 యూనియన్, సాక శ్రీనివాస శేఖర్ కంపెనీ సెక్రటరీ ఎన్.వెంకన్నబాబు ఏఐటీయూసీ యూనియన్, జే.వీరభద్రరావు, సెక్రటరీ ఓసి అసోసియేషన్, డి.సింహాచలం, కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్, యు.లక్ష్మణరావు సెక్రటరీ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ పెద్దాపురం డివిజన్, మరియు పలువురు నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# వివాదాస్పదమైన వ్యాఖ్యలతో ఫ్లెక్సీలు వద్దు



**-కొత్తపేట డిఎస్పీ మురళీ మోహన్**

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** వివాదాస్పదమైన వ్యాఖ్యలతో ఫ్లెక్సీలు వద్దని కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ సూచించారు.డిఎస్పీ కార్యాలయంలో సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పది మండలాలకు సంబంధించిన ఫ్లెక్సీలు ప్రింటింగ్ యజమానులతో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఫ్లెక్సీలు ప్రింటింగ్ పై పలు సూచనలను సూచించారు.ఎవరు కూడా వివాదాస్పదమైన వ్యాఖ్యలు ప్రింట్ చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రానున్న సినిమాలకు సంబంధించి,దసరాకు సంబంధించి ఎక్కడైనా నిబంధనలు అతిక్రమించి ఏదైనా అనుచితమైన కంటెంట్,వివాదాస్పదవ్యాఖ్యలు,రెండు కులాలు, మతాలు మధ్యన విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రింట్ చేస్తే వారిని చట్టపరిధిలోకి తీసుకువచ్చి వారికి శిక్ష పడేలా చేస్తామన్నారు.నిబంధనలను అతిక్రమిస్తే ఫ్లెక్సీ షాపు యజమానిదే బాధ్యతని హెచ్చరించారు.ఎవరైనా వ్యక్తులు అనుచితమైన,వివాదాస్పదమైన కంటెంట్ ను ప్రచురించమని చెప్పి ఫ్లెక్సీ షాప్ ఓనర్లపై ఒత్తిడి తెస్తే అట్టి విషయాన్ని పోలీసులకు తెలియజేయమని చెప్పి వారిపై కూడా యాక్షన్ తీసుకుంటామని భరోసానిచ్చారు.ప్రభుత్వ స్థలాల్లో ఫ్లెక్సీలు పెట్టదలుచుకుంటే ముందస్తుగా సంబంధిత శాఖల నుంచి పర్మిషన్ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రావులపాలెం టౌన్ సీ.ఐ శేఖర్ బాబు,పి.గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమరాజు,కొత్తపేట ఎస్సై సురేంద్ర పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్రప్రదేశ్ వైపు పయనిద్దాం : కలెక్టర్ కీర్తి చేకూరి



**-ప్రతీ ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలి: ఎమ్మెల్సీ సోమువీర్రాజు**

**-నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** అధిక ఉష్ణోగ్రతలు నివారించడానికి ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని, వాటిని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక తారకరామ నగర్లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, స్థానికులతో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, జిల్లాను కాలుష్యరహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్న ధృఢ సంకల్పంతో ముందుకువెళు తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వివిధ సంక్షేమ శాఖ వసతి గృహాల ఆవరణల్లో మొక్కలు నాటాలని సూచించారు. చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణకు చాలా అవసరమని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. కావున నాటే ప్రతి మొక్క బ్రతికేలా చూసుకోవాలని సూచించారు. అలాగే స్వచ్ఛాంధ్ర నిర్మాణ క్రమంలో ఈ-వ్యర్థాలను (ఎలక్ట్రానిక్) సరైన రీతిలో తొలగించకపోతే వాటి నుంచి వెలువడే లెడ్ వంటి రసాయనాలు ప్రజలకు ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తాయన్నారు. ప్రజలు తమ ఇళ్లలో పాడైన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఇంట్లో ఉంచుకోవడం ద్వారా లేదా విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాల్లో పారవేయడం వల్ల వాయుకాలుష్యం పెరుగుతుందని కలెక్టర్ అన్నారు. క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత సమస్యను అరికట్టేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుందన్నారు. కనుక ఎలక్ట్రానిక్ పరికరాలు వినియోగించే ప్రతిఒక్కరూ రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్ అనే మూడు విషయాలను గుర్తుంచుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు నాటడాన్ని ప్రతీ పౌరుడు తన సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. మానవాళి మనుగడ పచ్చదనం పరిఢవిల్లితేనే సాధ్యమవుతుందన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గ్రహించాలన్నారు. ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం ద్వారానే మనిషి మనుగడ సరైన మార్గంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. మొక్కలు నాటడంతో భారీ ఉష్ణోగ్రతలను నియంత్రించ వచ్చని.. కనుక ప్రతిఒక్కరూ మొక్కలను సంరక్షించి జీవావరణాన్ని కాపాడాలని కోరారు.

కార్యక్రమంలో నగర అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, సెక్రటరీ జి.శైలజావల్లి, ఎంహెచ్ఓ వినూత్న, ఏడిహెచ్ పి. అనిత కుమారి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ యానాపు యేసు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రీన్ ఆంధ్రా సాధిద్దాం



**రాజానగరం,మేజర్న్యూస్ :** శనివారం రాజమహేంద్రవరం, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని స్థానిక వ్యవసాయ కళాశాలలో, కళాశాల అసోసియేట్ డీన్ ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారము "సాసా" కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల (సెప్టెంబర్ 2025) అంశం "గ్రీన్ ఆంధ్రా" ను పురస్కరించుకుని, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది కళాశాల ఆవరణలోని పచ్చని మొక్కలను నాటడం జరిగిందిన్నారు. ఈ కార్యక్రమంలో గంగ రావి నుంచి వివిధ జాతుల మొక్కలను, ఉద్యానవన మరియు సేద్య విభాగాల మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు నాటడం జరిగిందన్నారు. ఈ సందర్భంలో జాతీయ సేవా పథకం అధికారి డా. వసంత భాను చెబుతూ, చెట్లను సంరక్షించడం వలన పర్యావరణం ఆరోగ్యంగా ఉంచబడుతుంది అని, మిద్దె తోటల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా నగర ప్రాంతాల్లో పచ్చదనం పెరిగి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఉద్యాన శాస్త్ర విభాగాధిపతి డా. సునీత యమ్., ప్రొఫెషన్ భవానీ ప్రసాద్, డా. రమేష్ తదితర భోధక, భోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేమని వారు లేనిదే ప్రజారోగ్యం లేదని, కొవిడ్ సమయంలో ప్రాణాలను కూడా లెక్కచేయక విధులు నిర్వర్తించిన తీరు మరువలేనిదని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం గండేపల్లి మండలం జడ్ రాగంపేట పంచాయతీ రాజమండ్రి రోడ్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో జగ్గంపేట మండలం లో 102 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఘన సన్మానం, మెడికల్ కిట్లు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే నెహ్రూ శానిటేషన్ కిట్లు తోపాటుజ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా స్టీల్ వాటర్ బాటిల్ అందజేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. జగ్గంపేట మండలం ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూమాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశుధ్య కార్మికులకు మనోధర్యం కల్పించేలా వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించి వారిని ఘనంగా సత్కరించి వారికి శానిటేషన్ కిట్లు పంపిణీ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం తీసుకున్నామని అన్నారు. అదేవిధంగా ప్రతి పంచాయతీలను పారిశుద్ధ్య కార్మికుల జీతాలు పెంచి అందించాలని సెక్రెటరీ ఆదేశించారు. దీనికి కావాల్సిన పర్మిషన్లు నేను తీసుకొస్తాను. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, అడపా భరత్, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రణీత్, అడబాల వెంకటేశ్వరరావు, పైడిపాల సూరిబాబు, బుర్రి సత్తిబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పాండ్రంగి రాంబాబు, లక్కిరెడ్డి సూర్యావతి, బస్వా చినబాబు, రేఖ బుల్లి రాజు, ఉప్పలపాటి బుల్లెబ్బ, మండపాక అప్పన్న దొర, రాయి సాయి, సర్వసిద్ధి లక్ష్మణరావు, కంటే రామారావు, సుంకర సీతారామయ్య, బిక్కిన బాబి, తదితరులు పాల్గొన్నారు.